50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18.

ఏడిప్రతి 50 పైసలు

శుక్రవారం 15-6-1979

ORGANO

ELEPHANT BRAND

ఏనుగుమార్కు రబ్బర్ రోలర్సునే వాడండి

ఆర్గానో రబ్బర్స్ ప్రై. లి. ఢిల్లీ

బ్రాంచి : విజయవాడ

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 23

నెల్లూరు రంగమహల్లో

దిగ్విజయమైన

5 వ వారం

త్రిమూర్తి కంబైన్స్

దొంగలకు సవాల్

కృష్ణ, జయప్రద నటించిన

వర్ణచిత్రం

# నెల్లూరులో సంపూర్ణ బంద్ గ్రహణం

## కావలిలో పోలీస్ కాల్పులు : ఒక యువకుడి మరణం

నెల్లూరుజిల్లాకు 15వతేది సంపూర్ణ బంద్ గ్రహణం పట్టింది. ఉత్తగ్రహణమేకాదు; ఈ బంద్ ఒక నిండుప్రాణాన్ని బలి తీసుకున్నదికూడా; కావలిలో ఈరోజు 11-30 గంటలకు ఆర్. డి. ఓ ఆఫీసు ముందు జరిగిన పోలీసు కాల్పుల్లో చింతంరెడ్డి శేషురెడ్డి అనే ఇరవయ్యేళ్ళ యువకుడు మరణించారు.

నెల్లూరులో అఖిలపక్ష సంఘంవారు రైతుల పేరుమీదుగా పదకొండురోజులుగా జరుపుతున్న రిలే నిరాహార దీక్షలు వగైరా ఆందోళనలకు పతాక సన్నివేశంగా ఈ రోజు బంద్ జరిపారు.

'బంద్' అని పసిపాప అన్నా చాలు అంగళ్ళు గింగళ్ళు పాటంతటవే మూతబడి పోతున్నాయి. మనకెందుకొచ్చిన గొడవలెమ్మని ఎక్కడివాళ్ళక్కడ తలుపులు బిడాయించుకొని కూచుంటున్నారు. ఆ బంద్‌ను అంగీకరించలేనివాళ్ళు సైతం మౌనంగా వుండిపోతున్నారు. అందువల్ల 'బంద్' అని పిలుపు యివ్వాలేగాని అది విజయవంతం కాకుండాపోయే ప్రశ్నేలేదు, దాన్ని ఛేదించే ప్రయత్నమూ ఉండదు.

తుఫానువల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్రప్రభుత్వం సహాయం చేయడంలేదనే మిషతో ప్రారంభించిన ఈ బంద్‌లో రైతులెవరున్నారో మాకు తెలియదు కానీ మారెడ్డి కృష్ణస్వామి వంటి రైతుబాంధవులు, జనతా, కాంగ్రెసు సి.పి.ఐ. వగైరా ప్రతిపక్షాలు, శ్రీ ఆనం సంజీవరెడ్డి వంటి అనంతృప్త రాజకీయజీవులు ఉన్నారు.

బంద్ ఎందుకో తెలియకపోయినా, నెల్లూరులో అన్ని అంగళ్ళూ మూసేశారు. బస్సులన్నీ ఆపేశారు. రిక్షాలకు విశ్రాంతియిచ్చేశారు. కలెక్టరాఫీసు మూతవెయ్యడమే కాదు, తాళం కూడా బిగించేశారు. జి.ప. కార్యాలయం కూడా బిగించేశారు. జిల్లాకోర్టు మొదట తెరిచారు కానీ, తర్వాత కాసేపటికే మూసేసుకున్నారు. ఆర్. డి. ఓ. ఆఫీసు, తాలూకాఫీసు మాత్రం యథావిధిగా పనిచేశాయి. ఉద్యోగులందరూ లక్షణంగా ఆఫీసుకు హాజరై తమపనులు చూసుకొన్నారు. ఆనం భక్తవత్సలరెడ్డి వగైరా పదిహేనుమంది ఆర్. డి. ఓ. ఆఫీసుకు వెళ్ళి మూయించమన్నారట. ఆర్. డి. ఓ. తానుగా మూయడానికి లేదని చెప్పాడట. వాళ్ళను కాసేపు అరెస్టు చేసినట్లున్నారు. ఈలోగా శ్రీ ఆనం వెంకటరెడ్డి తదితరులు ఆఫీసుమీదికెళ్ళారట. అప్పటికి ఆఫీసు మూతవేసినట్టు కనిపించి, తర్వాత మామూలుగానే పనిచేశారట.

అసలు సంగతి చెప్పాలంటే అల్లర్లకు ఘర్షణలకు అవకాశం దొరకలేదు. ఎవరిపాటికి వాళ్ళు తలుపులు మూసుకొని పోతుంటే ఇక ఘర్షణ ఎట్లా ఏర్పడుతుంది? నిరోధిస్తేనో. నిరోధిస్తేనో కదా గలభా, గలాటా ఉండేది. అందుకు ఎవరూ సిద్ధంగా లేకపోవడంవల్ల, ఘర్షణ కోరుకునేవారికి సైతం నిరాశ కల్గినట్లుంది. 12 గంటలప్పుడు జాయింట్ కలెక్టరు శ్రీ వి. ఎస్. సంపత్ కలెక్టరాఫీసులోకి పోవాలి చేయడం కోసం పోబోతే కొందరు అడ్డగించారట. ఒక వందమందిని అరెస్టు చేశారు ఇటువంటి చెదురుమదురు సంఘటనలు తప్ప, చెప్పుకోదగ్గవి, శాంతిభద్రతలకు భంగకరమైనవి నెల్లూరులో ఎక్కడాలేవు. నెల్లూరులోనే కాదు; జిల్లా మొత్తం మీద కూడా ఎక్కడా జరగలేదు. ఒక్క కావలిలో తప్ప:

కావలిలో కూడా ఉదయం ప్రశాంతంగానే బంద్ ప్రారంభమైంది. ఆఫీసులు ఆఫీసులన్నీ మూసేశారు. కోర్టు తప్ప, అంగళ్ళు, బస్సులు కూడా లేవు. మధ్యాహ్నందాకా అంతా సజావుగానే జరిగిపోయింది. 11-30 అప్పుడు ఆర్.డి.ఓ. ఆఫీసుమీద పడ్డారట, లోపలకుపోయిన గుమాస్తాలను బయటకు పంపమని అడిగారట. బయటకుపొమ్మని నేనెట్లా చెప్తాను. అని ఆర్.డి.ఓ అన్నారట. దాంతో ఘర్షణ చెలరేగింది. ఆఫీసుతలుపులు పగలగొట్టారట. పరిస్థితిఅదుపుతప్పడంతో పోలీసులు లాఠీచార్జి చేశారట. అంతటితో జనం చెల్లాచెదురైపోయారట. ఐతే తర్వాత ఏమి జరిగిందో ఎట్లా జరిగిందో ఇంకా స్పష్టంగా

—కొరవ 8వ పేజీలో

తియ్యని మిఠాయిలు

చల్లని పానీయాలు

తియ్యని మిఠాయిలు

చల్లని పానీయాలు

తియ్యని మిఠాయిలు

చల్లని పానీయాలు

తియ్యని మిఠాయిలు

చల్లని పానీయాలు

తియ్యని మిఠాయిలు

చల్లని పానీయాలు

తియ్యని మిఠాయిలు

చల్లని పానీయాలు

మురళీకృష్ణ భవన్

PHONE : 1843

M.B.,B.S

ENTRANCE

2nd Batch (Last Batch)

CLASSES : 18-6-79

2nd Batch లో కొద్దిసీట్లు మాత్రమే కలవు.

RAJU tutorials

H. O. Chakali Street NELLORE

Branch Opp. Fish Market NELLORE



## చిత్రాల వివరణ

★ ఎడమవైపు: కోలాహలపూరిత స్వాగతం చెప్పిన ప్రజలకు రాష్ట్రపతి సంజీవరెడ్డి అభివందనం చేస్తున్నారు. ప్రక్కన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి.

★ కుడివైపు: పెదపట్టపుపాలెంలో (చెన్నాయపాలెం) మొదటగా జిల్లాలో అడుగుపెట్టిన రాష్ట్రపతిని నిలువెత్తు పచ్చని పూలమాలతో రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి స్వాగతం.

★ కుడివైపు క్రింద: ప్రారంభోత్సవం గృహోత్సవం చేయకుండా దేశ ప్రథమపౌరుణ్ణి మొదటి అతిథిగా స్వీకరించిన నెల్లూరు రోడ్లు భవనాల శాఖవారి నాలుగుంటల గెస్ట్‌హౌస్.

—ఫోటోలు: సురేంద్ర





# "ఇంకా పార్టీలేమిటయ్యా ప్రమాదంలో ఉంటే...!"

హస్తినాపురంబులో, ఆ మూల సౌధంబులో, సకల రాజలాంఛనంబులలో కాలక్షేపంచేస్తూ, అడపాదడపా దేశ కాల పరిస్థితులమీద సంతోష సంతాపాదులు వ్యక్తపరుస్తూ, దేశప్రజలకు సుమతీశతకం బోధిస్తూ, అలంకారప్రాయంగా అనవసర సాక్షిగా ఉండే 'దేశాధినేత' రాష్ట్రపతి అనే అభిప్రాయాన్ని సమూలంగా

**రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి తుఫాన్ పర్యటన**

మార్చేస్తూ, ఆపదల్లోవున్న ఆపన్నుల మధ్యకు ఉరికి, మనస్సువిప్పి మాట్లాడి, నోరారా ఊరడించి, ఒక కొత్త సంప్రదాయాన్ని ఏర్పరుస్తున్నారు శ్రీ నీలం సంజీవరెడ్డి. అప్పుడు-అమెరికాలో ప్రమాదకరమైన చికిత్స పొంది తిరిగివచ్చిన వెంటనే వైద్యులు వారించినా 'నా ప్రజల్లోకి నన్ను వెళ్ల నీండి' అని ఆవేశంతో 'సరికించెప్పడ'న్నట్లు దివిసీమకు దిగివచ్చారాయన. ఇప్పుడు-సహాయ కార్యక్రమాలకు ఆటంకం కాకుండా కొన్నాళ్ళాగి, ఆటుతర్వాత హుటాహుటిగా నెల్లూరు, ప్రకాశంజిల్లాల్లో తుఫాను ప్రాంతాలు సందర్శించడమేగాక, హరిజనులమధ్య కూర్చొని, వాళ్ల కష్టనిష్టూరాలు విని, సలహాలిచ్చి వెళ్ళారు. అందువల్లనే సంజీవరెడ్డిగారు 'రాజలాంఛనాలు లేని రాష్ట్రపతి; A President with difference.

రాష్ట్రపతి రాకకోసం ఆర్భాటాలు ఆడంబరాలు జరగలేదనికాదు. ఎక్కువగానే జరిగాయి. ఆయన తుఫాను బీభత్సం చూడ్డానికా, వివాహోత్సవం తిలకించడానికా వస్తున్నది!— అనిపించేంత ఘనంగా ఏర్పాట్లుచేశారు. పగటిపూటవచ్చిపోయారు గనుక విద్యుద్దీప విన్యాసాలులేవుకానీ, దారిపొడవునా స్వాగత తోరణాలు వగైరా అంతా యథావిధిగానే వుండినాయి. చెన్నాయపాలెం పట్టపుపాలెంలోను, కోడూరుపాడులోను హెలికాప్టర్ దిగడానికి నలభయ్యేసివేలు తగలేసి హెలిపాడ్లు కట్టారు. రెడ్ కార్పెట్లు పరిచారు. బ్రహ్మాండమైన వేదికకట్టారు. పడవకార్ల చేత పునపీడుల్లో కవాతుచేయించారు. ఇంత దడబిడలు జరిగినా, ఆయన్ని చూడగానే 'మన సంజీవరెడ్డి' అన్న సంబరం సంతోషం లోలోపల కల్గాయి.

ఇక్కడ హెలిప్యాడ్లనుగూర్చి ఒక్క మాట చెప్పాలి. చెన్నాయపాలెం హెలిప్యాడ్‌కు 46 వేలు ఖర్చయిందట. అంతకంటే, ఆడబ్బుతో కావలినుండి చెన్నాయపాలానికి చక్కని రాజమార్గమే వేయించి వుండవచ్చు రాష్ట్రపతి రాకలో హెలి

—కొరవ 11 వ పేజీలో

# నాయుడుపేట బస్టాండు ఆదాయం లక్షా 60 వేలు- సౌకర్యాలు శూన్యం!

ఒక్క నాయుడుపేట బస్టాండనే ఏమిః జిల్లాలో ఏ బస్టాండు పరిస్థితి చూచినా అధ్వాన్నం చతుర్మధ్యంగానే ఉంది. అన్నిట్లోనూ నాయుడుపేట బస్టాండుది పస్టు మార్కు.

## జిల్లా వార్తలు

నాయుడుపేట పంచాయతీ పెత్తనంలో వున్న ఈబస్టాండుకు నిజానికి దరిద్రంలేదు. దీనివల్ల ఏటా లక్ష 60 వేల రూపాయలు ఆదాయంవస్తూంది పంచాయతీకి. బస్టాండులోని హోటల్, కూల్‌డ్రింక్స్ షాపు, కిళ్ళీషాపు వగైరాల ఏటా వేలం వేస్తారు. ఈ సంవత్సరం హోటల్ 65 వేలకు, కూల్ డ్రింక్స్ షాపు 30 వేలకు, కిళ్ళీ అంగడి 28 వేలకు పండ్ల అంగడి 15 వేలకు, మంగలిషాపు రూ 4500 లు వేలం పాడారట. పంచాయితీకి ఇంత ఆదాయం తెస్తున్న బస్టాండు బహుశా జిల్లాలో మరొకటి లేదేమో! ఇంత నికృష్టంగా అబందరగా వున్న బస్టాండు కూడా ఇంకొకటి ఉండదు!

అసలిక్కడ బస్టాండంటూ ప్రత్యేకంగా ఏమీలేదు. రోడ్డు ప్రక్కన బస్సులునిల్చే చోటే బస్టాండయింది. ప్రయాణీకుల వసతినిగూర్చి పట్టించుకునే దిక్కు లేదు. ప్రయాణీకుల వసతిగృహం అంటూ కొన్నేళ్ళ క్రితం ఒకకొట్టు కట్టించారు. అందులో ఎప్పుడూ బిచ్చగాళ్ళు, పనిపాటా లేని గోమర్లు కాళ్ళు బారజాపి విశ్రాంతి తీసుకుంటుంటారేకాని, ప్రయాణీకులకు మాత్రం ఉపయోగపడదు. ప్రయాణీకులు చెట్లక్రింద, లేదా మండుటెండలో పడిగాపులు కాయాల్సిందే!

ఇటీవల సదరు ప్రయాణీకుల వసతి గృహమనబడే మురికికూపంలో హోటల్ యిలాకా బొచ్చుగొట్టు తెచ్చి పడేశారు. అంత

—కొరవ 12 వ పేజీలో



# నటులచుట్టూ తిరుగుతుంటే పరిశ్రమకు మోక్షం వుండదు!

తెలుగు సినిమా రంగంలో నటుల ప్రాబల్యం మరీ మితిమీరుతున్నది. పాత్రల చిత్రణలో, కథా రచనలో, దర్శకత్వంలో.... ఒక టేమిటి-అన్నిటా నటుల ఆధిక్యం స్పష్టంగా కన్పిస్తున్నది. దీనివల్ల చిత్రాలలో పాత్రలు కన్పించడంలేదు. పాత్రధారులే కన్పిస్తున్నారు. చిత్రం జయాపజయాలుకూడా నటుడికే ఆపాదించబడుతున్నాయి. ఈ ఆధిక్యత క్రింద దర్శకుడు మసకై, మరుగైపోతున్నాడు. దర్శకుడి ముద్ర అంటూ చిత్రంలో కన్పించే అవకాశం లేకుండా పోతున్నది.

ఎప్పుడో గూడవల్లి రామబ్రహ్మం, బి. ఎన్. రెడ్డి, కె. వి. రెడ్డి తదితర ప్రముఖుల చిత్రాల్లో దర్శకుడు ప్రధాన పాత్ర వహిస్తుండేవారు. కొమ్ములు తిరిగిన నటులుకూడా దర్శకుడి మాటకు ఎదురు చెప్పలేకపోయేవారు. ఆ రోజుల్లో, ఆ 'కమాండ్' వల్ల దర్శకుడికి చిత్రంలో తన ప్రతిభ చూపడానికి అవకాశం వుండేది. ఆ స్వేచ్ఛవల్ల చిత్రాన్ని సహజంగా, సమగ్రంగా రూపొందించే వీలు కలిగేది. కథలో అవసరాన్నిబట్టి, ప్రాధాన్యాన్నిబట్టి పాత్రలను మలిచేవారు.

ఇప్పుడా రోజులు పోయాయి. నటుడిని లేదా నటిని దృష్టిలో వుంచుకొని కథలల్లే రోజులు వచ్చాయి. పేరుపొందిన హీరో నటిస్తే, ఇక ఎట్టి పరిస్థితులలోను అతడి పాత్రను మించిన పాత్ర వుండకూడదు. ఒకవేళ వుంటే, దాని ప్రాధాన్యతను నిర్దాక్షిణ్యంగా కత్తిరించివేయాలి. లేకుంటే ఆ అగ్రనటులవారు అలుక వహించవచ్చు.

ఈ ధోరణి సాంఘిక చిత్రాలవరకే పరిమితమైవుంటే, గుడ్డిలో మెల్లగా వుండేది. కానీ, చారిత్రిక, పౌరాణిక చిత్రాలలోకూడా ఇటువంటి పెడధోరణులు ప్రవేశిస్తున్నాయి. దీనివల్ల తరతరాలుగా ప్రజలలో ముద్రపడిపోయిన కొన్ని సంఘటనలు, పాత్రలు, వాటిస్థాయిని కోల్పోయి నటుడి వ్యక్తిగతస్థాయికి దిగజారిపోతున్నాయి. ఈ దిగజారుడువల్ల వాటి గొప్పతనమే పోతున్నది.

శ్రీమద్విరాటపర్వం, ఈ నిరంకుశత్వానికి ఒక ఉదాహరణ. ఈ కథలో కీచకుడికి ఎంత ప్రాధాన్యంవుండాలో భీముడికీ అంతే ప్రాముఖ్యం యివ్వాలి. కీచకుడిని కథానాయకుడిగాచేసినా, ఇద్దరికీ ఒకేస్థానం యివ్వటం తప్పనిసరి. అయితే నిజానికి, ఈ చిత్రంలో భీముణ్ణి చవటగా మార్చిపారేశారు. కీచకవధ సన్నివేశంలో అతణ్ణి బలహీనుడిగానేకాదు, పిరికిపందగాకూడా చిత్రించారు. ఇది ఒక పౌరాణికపాత్రకు అన్యాయం చేయడమే. కీచకుడు ఎంతటి బలవంతుడో, భీముడుకూడా అంతే బలవంతుడు. అది అందరికీ తెలిసినవిషయం. దాన్ని మార్చిచూపించినంతమాత్రాన వారి అభిప్రాయం మారదు. అయితే ఇద్దరినీ ఒకేస్థాయిలోచూపిస్తే, తనగొప్పతనం కొరవడవచ్చునని ఆనటుడు భయపడి వుండవచ్చు.

నటుల నిరంకుశత్వానికి ఇదొక ఉదాహరణమాత్రమే. ఈ నిరంకుశత్వం పరిశ్రమకు ఆరోగ్యకరమా? ఎప్పటికీ కాదు. కొందరు స్వతంత్ర దర్శకులు ఈ నిరంకుశత్వాలను సహించలేకనే కొత్తనటులమీద ఆధారపడి చిత్రాలు తీస్తున్నారు. నిజానికి వారికి పేరేమీ తీసిపోరుకూడా! అయితే ఈ కొత్తవారు కొద్దిగా నిలదొక్కుకున్న తర్వాత, పాతవారిబాటలోనే నడుస్తున్నారు. అందువల్ల ఇదొక విషవలయంగా తయారౌతున్నది. దీనిని ఎక్కడో ఒకచోట ఛేదించాలి. లేకుంటే పరిశ్రమకు మోక్షమే వుండదు.

## సినిమా

### బాపు దర్శకత్వంలో త్యాగయ్యగా అక్కినేని!

మహాకవి త్యాగయ్య జీవితకథను బాపు తెరకెక్కిస్తున్నారు. నాగేశ్వరరావు త్యాగయ్యగా నటిస్తారట.

త్యాగయ్య కథను తెరకెక్కించాలనే కోర్కె నాగేశ్వరరావులో చాలాకాలంనుంచి ఉంది. ఆ పాత్రపైన ఆయనకు ఎనలేని మక్కువ. అయితే, ఎందువల్లనో యింత కాలం ఆ ప్రయత్నం ఒకరూపం దిద్దుకోలేకపోయింది. అంతా మనమంచికే అన్నట్టు, ఆలస్యం అయినాకూడా త్యాగయ్య కథ బాపు చేతిలో పడడం ఒకరకంగా తెలుగువారి అదృష్టమే. నాగేశ్వరరావు అమెరికా పర్యటననుంచి తిరిగిరాగానే చిత్రం మొదలు పెడతారట. శుభం.

### తెలుగు చిత్రానికి తమిళ దర్శకుడు!

తమిళ సంచలన దర్శకుడు భారతీరాజాతో ఒకచిత్రం నిర్మించడానికి రావుల అంకయ్య గౌడ్ రంగం సిద్ధం చేస్తున్నారు. తమిళ చిత్రం 'పుదియవార్పుగళ్' ఆధారంగా నిర్మించ తలపెట్టిన ఈ చిత్రం పేరు 'కొత్త జీవితాలు'.

దర్శకుడ్ని సరే, దిగుమతి చేసుకొంటున్నారు. కనీసం కథనైనా కొత్తదిగాచూసి ఎన్నుకోకూడదా? ఆఖరికి కథలకుకూడా తెలుగు పరిశ్రమ గొడ్డుపోయిందా?

### చరితచిత్ర కొత్తచిత్రం

యువదర్శకుడు వాసు దర్శకత్వంలో చరితచిత్రవారు ఒక కొత్తచిత్రం ప్రారం

—కొరవ 10 వ పేజీలో

# విరాటపర్వమా? గిరాటపర్వమా?

భారతాన్ని ఎవరో మహానుభావుడు 'గీరతం' చేశాడట. ఆ కోవకు చెందినవారేమో ఎన్. టి. రామారావుగారు విరాటపర్వాన్ని 'గిరాటపర్వం'గా రూపొందించి మనపైకి సంధించారు. తిక్కన మహాభారతంలో ఉన్నది 'విరాటపర్వ'మే ("హృదయాహ్లాది చతుర్థమూర్తిని కథోపేతంబు నానారసాభ్యుదయోల్లాసి విరాటపర్వమట యుద్యోగ దురీణం..") కానీ, 'శ్రీమద్విరాటపర్వము'కాదు. 'శ్రీమత్' చేర్చిందే తమ చిత్రానికి శ్రీమంతం కాదనుకొన్నారేమో శ్రీవారు; పోనీండి.

ఈ చిత్రానికి విరాటపర్వమని నామకరణం చేశారుగనుక, మహాభారతంలోని విరాటపర్వం కథా కమామీషు ఇందులో ఉంటాయని అనుకొంటాం. కానీ ఇందులో ఉన్నదంతా కొండవీటి వెంకటకవిగారి పైత్యమే. 'విరాటపర్వ'మని పేరు పెట్టకుండా ఏ ఆట ఆడినా, ఏమార్పు చేసినా ఎవరికీ అభ్యంతరం ఉండదు. అటువంటి సృష్టి లోగడ కె. వి. రెడ్డిగారు (మాయాబజార్)లో చేశారుకూడా. కానీ విరాటపర్వంలో లేని సంఘటనలను దానిమీద సరఫరా చేయడం ఒక విచిత్రమైన వ్యాపారమే.

సంఘటనలేకాదు; పాత్ర చిత్రణ కూడా పూర్తిగా తల్లక్రిందులు చేశారు.

## మరొక సమీక్ష

కీచకుడు ఉదాత్తుడట, తనసోదరి సుదేష్ణ కోసం జీవితాన్నే త్యాగంచేసిన ఉత్తముడట, కామ వికారాలే ఎరుగని సత్పురుషుడట. ఎందుకీ విశ్వామిత్ర సృష్టి? యథార్థంగా కీచకుణ్ణి పీనవర్తనుడుగా చూపిస్తే కల్గే నష్టమేమిటి? పోనీ, కీచకుణ్ణి ఉదాత్తుడుగా రూపొందించినందువల్ల కలిగిన ప్రయోజనమేమిటి?

ప్రయోజనం లేకపోగా, అన్ని అవక

—కొరవ 10 వ పేజీలో

కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్
అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.
అందరికన్న నేనే గొప్ప!




20% అధిక శక్తి
అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ రాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.
కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ
National
సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

